ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

10.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేరళలోని వాయనాడ్ కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటిస్తున్నారు.
2. భారత్, తిమోర్ లెస్ట్ దేశాలు గాఢమైన స్నేహభావం తోను, ప్రజాస్వామ్య పరిరక్షణ సంకల్పం తోను ముందుకు సాగుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
3. దేశ రక్షణ ఎగుమతులు గత సంవత్సరంతో పోలిస్తే 2024-25 మొదటి త్రైమాసికంలో 78 శాతం పెరిగాయి.
4. ఈరోజు ప్రపంచ సింహాల దినోత్సవం జరుపుకుంటున్నారు. సింహాల సంరక్షణకు అవగాహన కల్పించడం కోసం ఏటా ఈ దినోత్సవం జరుపుకుంటారు.

## DAY PM-KERALA VISIT

కేరళలోని కొండచరియలు విరిగిపడి అతలాకుతలం అయిన వాయనాడ్‌లో సహాయ , పునరావాస చర్యలను సమీక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం కన్నూర్ విమానాశ్రయానికి చేరుకున్నారు. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కేంద్ర పర్యాటక, పెట్రోలియం, సహజ వాయు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి, తదితరులు ప్రధానమంత్రికి స్వాగతం పలికారు. మోదీ హెలికాప్టర్ లో వయనాడ్ చేరుకుని కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహిస్తారు. సహాయ చర్యల కోసం సైన్యం నిర్మించిన బెయిలీ వంతెనను, సహాయ శిబిరాన్ని, ఆసుపత్రిని సందర్శిస్తారు. ఈ విపత్తులో ప్రాణాలతో బయడపడిన వారితో నరేంద్రమోదీ మాట్లాడతారు. విపత్తు గురించి,

కొనసాగుతున్న గాలింపు చర్యలపై సమీక్ష నిర్వహిస్తారు. ఈ సాయంత్రానికి కన్నూర్ చేరుకుని తిరిగి ఢిల్లీ వెళతారు.

NSD

## DAY PREZ-TIMOR (WITH V/C)

భారత్, తిమోర్ లెస్ట్ గాఢమైన స్నేహభావం తోను, ప్రజాస్వామ్య పరిరక్షణ సంకల్పం తోను ముందుకు సాగుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. తిమోర్ లో పర్యటిస్తున్న రాష్ట్రపతి ఆ దేశ అధ్యక్షుడు జోస్ రామోస్ హోర్టా, ప్రధాన మంత్రి కే రాలా క్సానానా గుస్మావో తో సమావేశమయ్యారు. రాష్ట్రపతికి ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం గ్రాండ్ కోలర్ ఆఫ్ ఆర్డర్ ను ప్రదానం చేశారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం ద్రౌపది ముర్ము విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తిమోర్ లెస్ట్ అంతర్జాతీయ సౌర శక్తి కూటమి, విపత్తు, రక్షణ, మౌలిక వసతుల సంకీర్ణంలో చేరాలని ఉభయ దేశాలు కాంక్షిస్తున్నాయని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య సిద్ధాంతాలను ప్రశంసిస్తూ... తమ దేశానికి ఐటి, డిజిటల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్, వైద్య, ఔషధ రంగాలు, సామర్థ్య నిర్మాణంలో సహకారం అందించాలని కోరారు. ప్రసార భారతి, రేడియో టెలివిజన్ రంగాల్లో ఉభయ దేశాల మధ్య సహకరానికి సంబంధించి రాష్ట్రపతి ఆ దేశ ప్రధానమంత్రి మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

NSD

## REV OVERALL CABINET

ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ రెండవ దశ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే ఐదేళ్లలో ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద 3 కోట్ల కొత్త ఇళ్లను నిర్మించనున్నట్లు సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గత రాత్రి మీడియాకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్ల ఇళ్లు , పట్టణ ప్రాంతాల్లో కోటి ఇళ్లు నిర్మిస్తామని , ఈ పథకానికి బడ్జెట్లో 3 లక్షల 60 వేల కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వివరించారు. ఈ పథకం కింద పట్టణ ప్రాంతాల్లో పనిచేసే మహిళల కోసం వసతి గృహాలు ఏర్పాటుకు అవకాశం

కల్పిస్తారు. పేదలు, అల్పాదాయ, మధ్యాదాయ వర్గాలకు నాలుగు శాతం వడ్డీ రాయితీతో 25 లక్షల రూపాయల వరకు రుణాలు అందజేస్తారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై నిన్న కేంద్ర మంత్రివర్గంలో సవివరమైన చర్చ జరిగిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని నిబంధనలకు ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాజ్యాంగంలో ఎస్సీ , ఎస్టీల రిజర్వేషన్లలో క్రీమీలేయర్ అనే నిబంధన లేదని , రాజ్యాంగం ప్రకారం ఎస్సీ , ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నదే కేబినెట్ నిర్ణయమని వైష్ణవ్ స్పష్టం చేశారు.

NSD

## WORLD LION DAY

ఈరోజు ప్రపంచ సింహాల దినోత్సవం జరుపుకుంటున్నారు. అడవికి రాజైనా సింహాల సంరక్షణకు అవగాహన కల్పించడం కోసం ఏటా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పులుల సంఖ్య తగ్గిపోతుండడంతో వివిధ రకాలైన ముప్పు నుంచి వాటిని రక్షించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయంగా చైతన్యం కలిగించే లక్ష్యంతో ఈరోజు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. మన దేశంలో సింహాల సంరక్షణ సాంస్కృతికంగా, పర్యావరణ పరంగా ప్రాముఖ్యం కలిగిన అంశం. ఏషియాటిక్ జాతికి చెందిన సింహాల ఉనికి గిర్ అటవి ప్రాంతంలో మాత్రమే ఉంది. 2015 లో ఈ ప్రాంతంలో 523 సింహాలు ఉండగా, 2020 నాటికి సుమారు 674 కు పెరిగినట్లు పర్యావరణ శాఖ తెలిపింది. 2020వ సంవత్సరం ఆగస్టు 15న సింహాన్ని రక్షించండి అంటూ ఇచ్చిన పిలుపు సమగ్ర, దీర్ఘకాలిక, సంరక్షణ చర్యల ద్వారా ఏషియాటిక్ సింహాల భవిష్యత్తుకు కీలకంగా పరిణమించింది. గుజరాత్ లోని సాసన్ గిర్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఉత్సవంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొంటారు. సౌరాష్ట్ర పరిధిలోని 11 జిల్లాల్లో జరిగే ప్రపంచ సింహాల దినోత్సవంలో 11 వేల విద్యా సంస్థలకు చెందిన సుమారు 21 లక్షల మంది పాల్గొంటారు.

NSD

## DEFENCE EXPORT

దేశ రక్షణ ఎగుమతులు గత సంవత్సరంతో పోలిస్తే 2024-25 మొదటి త్రైమాసికంలో 78 శాతం పెరిగాయి. గత సంవత్సరం మొదటి త్రైమాసికంలో 3 వేల 865 కోట్ల రూపాయల రక్షణ ఎగుమతులు జరగగా, ఈ సంవత్సరం అదే కాలంలో ఎగుమతులు 6 వేల 915 కోట్ల రూపాయలకు పెరిగినట్లు రక్షణ శాఖ తెలిపింది. రక్షణ రంగంలో స్వావలంబన, ఆవిష్కరణల్లో నూతన స్థాయికి చేరాలన్నా ప్రభుత్వం సంకల్పాన్ని ఈ అభివృద్ధి సూచిస్తుందని రక్షణ శాఖ అధికార ప్రతినిధి ఏ. భరత్ భూషణ్ బాబు సామాజిక మాధ్యమంలో షేర్ చేసిన పోస్ట్ లో తెలిపారు.

**NSD**

**FOREIGN SECY NEPAL**

విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ నేపాల్ లో రేపటి నుంచి రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. భారత్, నేపాల్ దేశాల మధ్య తరచూ ఉన్నతస్థాయి సమావేశాలు జరిపే సంప్రదాయానికి అనుగుణంగా మన విదేశాంగ శాఖ కార్యదర్శి పర్యటిస్తున్నారని ఆ శాఖ పేర్కొంది. పొరుగు దేశానికి ప్రాధాన్యం అన్న మన దేశ విధానాన్ని అనుసరించి నేపాల్ తో సంబంధాలను మెరుగు పరుచుకునేందుకు ఈ పర్యటన దోహద పడుతుంది. ప్రాచీన కాలం నుండి భారత్, నేపాల్ దేశాల మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. ఇటీవలి కాలంలో ద్వైపాక్షిక సహకారం పటిష్టమై సాగుతున్నది. ఉన్నతస్థాయి సమావేశాలతో పాటు నేపాల్ లో మన ప్రభుత్వం అందించే సహాయంతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తి కావడం, కొత్తవి చేపట్టడంలో ప్రగతి గణనీయంగా ఉన్నది.

NSD

**SC NEET:**

రేపు జరగవలసిన 2024 నీట్ పిజి పరీక్షను వాయిదా వేయాలన్నా అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వాయిదా అభ్యర్థనను అంగీకరిస్తే 2 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును విఘాతం కలుగుతుందని పేర్కొంది. చాలా మంది అభ్యర్థులను గందరగోళంలో పడవేసే

నిర్ణయం తీసుకోలేమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డిపై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబి పార్దీవాలా, మనోజ్ మిశ్వాలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

**NSD**

## JAISHANKAR-MALDIVES

మాల్దీవులతో భారతదేశ భాగస్వామ్యం పరస్పర సంక్షేమం , ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలనే ధృడసంకల్పంతో సాగుతోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. మాలేలో వారి చర్చల తర్వాత మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్‌తో కలిసి డాక్టర్ జైశంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాల్దీవుల విదేశాంగ మంత్రితో పలవంతమైన చర్చలు జరిపినట్లు డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ వేదికగా చెప్పారు. అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్యం పెంపుదల , ద్వైపాక్షిక, ప్రాంతీయ భద్రత , వాణిజ్యం, డిజిటల్ సహకారానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. వీధి దీపాలు, మానసిక ఆరోగ్యం, పిల్లల స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య రంగాలలో ఆరు ప్రభావవంతమైన సమాజ అభివృద్ధి ప్రాజెక్టులను ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రారంభించారు.

NSD

## PARIS OLYMPICS

పారిస్ ఒలింపిక్స్ లో, భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ నిన్న సాయంత్రం పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ పోటీలో కాంస్య పత కం గెలుచుకున్నారు . సెహ్రావత్ 13-5తో ప్యూర్టోరికోకు చెందిన డారియన్ క్రూజ్‌ను ఓడించా రు. ఈ పతకంతో పారిస్ క్రీడల్లో భారత్‌కు లభించిన పతకాల సంఖ్య ఆరుకు పెరిగింది. కాగా, ప్రస్తుతం భారత్‌కు ఐదు కాంస్య పతకాలు , ఒక రజత పతకం లభించాయి. ఇదిలా ఉండగా , భారత్‌కు చెందిన చివరి పోటీదారు రెజ్లర్ రీతికా హుడా మహిళల ఫ్రీ స్టైల్ 76 కేజీల విభాగంలో ఈరోజు పోటీ పడుతుంది. 22 ఏళ్ల రీతికా తన ప్రారంభ రౌండ్‌లో హంగేరీకి చెందిన బెర్నాడెట్ నాగితో తలపడనుంది. ఈ పోటీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది. NSD

**PKM :: LAXMI DP-I 10.08.2024**

**DAY PM-KERALA VISIT**

Prime Minister Narendra Modi arrived at the Kannur airport this morning, on route to Wayanad. He was received at the airport by Kerala Governor Arif Mohammed Khan, Chief Minister Pinarayi Vijayan and Minister of State for Tourism, Petroleum and Natural Gas, Suresh Gopi among others. Mr Modi will leave for Wayanad by helicopter, where he will conduct an aerial survey of the landslide hit areas. The Prime Minister is likely to visit the Bailey bridge built by the Army, a relief camp and a local hospital. He will interact with the survivors of the disaster. He will also chair a review meeting, where a detailed briefing will be made about the disaster and the ongoing search operations. He will return to Kannur airport by evening, before departing for New Delhi.

**<>Raj Mohan/Kochi/MAIL/1135 hrs.**

PKM :: LAXMI DP-II 10.08.2024

**DAY PREZ-TIMOR (WITH V/C)**

President Droupadi Murmu was accorded the Grand Collar of Order of Timor Leste, the highest civil award by President José Ramos Horta at the Presidential Palace in Dili. President Murmu held meetings with President Horta and Prime Minister Gusmão on bilateral cooperation. Our reporter covering the President’s visit has filed this report.

(V/C-Sri Sai)

Addressing the press after the bilateral discussion with her counterpart, President Droupadi Murmu said that India and Timor Leste share a deep bond of friendship and shared commitment to democracy. President Murmu said that both the countries are exploring the possibility of Timor Leste joining the International Solar Alliance and the Coalition for Disaster Resilient Infrastructure. On the other hand, President Horta hailed India’s democratic ethos and called for assistance in IT digital infrastructure, medical and pharmaceutical sectors and Capacity building. President Murmu also held a bilateral discussion with Prime Minister Kay Rala sanana Gusmão where in MoUs were exchanged on co-operation

between Prasar Bharati and Radio Televisaun Timor Leste (RTTL), visa waiver for official and diplomatic passport holders and cooperation on cultural exchange program. Earlier in the day, President Droupadi Murmu received a 21-gun salute and inspected the guard of honour. She also paid floral tributes to the portrait of Former President of India Late Shri VV Giri on his birth anniversary at Timor Plaza Hotel. Sri Sai for Akashvani News, Timor Leste.

<>Sri Sai Vempati/TIMOR LESTE/MAIL/1205 hrs.

**PKM DP-I 10.08.2024**

**REV. DEFENCE EXPORT**

India's defence export soared by 78 percent in the first quarter of 2024-25 as compared to the same period last fiscal year. According to the Defence Ministry, defence export increased to rupees 6,915 crores in the first quarter of 2024-25, compared to ₹3,865 crore in the same quarter of the previous year. Sharing a poster on social media, Defence spokesperson A. Bharat Bhushan Babu said that this leap underscores the government's firm commitment to setting a new benchmark in self-reliance and innovation in the defence sector.

**<><>ABHISHEK/PALLAVI/1151 HRS**

**SWATI MP-I 10.08.2024**

**FOREIGN SECY NEPAL**

Foreign Secretary Vikram Misri will be on a two day official visit to Nepal from tomorrow. External Affairs Ministry said Foreign Secretary's visit continues the tradition of regular high level exchanges between the two countries. The visit reflects the priority India attaches to its relations with Nepal under its Neighborhood First policy.

Our correspondent reports that India and Nepal share an age-old civilizational, cultural and people-to-people connect. Bilateral cooperation between the two countries has further strengthened in recent years with continued momentum in high level exchanges and major infrastructure and connectivity projects in Nepal having been completed and new ones undertaken with Government of India's assistance. Foreign Secretary's visit will be an opportunity to further advance India-Nepal bilateral ties.

<><><>**SUPARNA/0753 HRS**

**SWATI MP-I 10.08.2024**

**WORLD LION DAY**

World Lion Day is being celebrated today with an emphasis to raise awareness about the conservation of the king of the jungle. The day aims to bring global attention to the declining number of lions and the urgent need to protect them from various threats. In India, the conservation of lions holds significant cultural and ecological importance. The country is home to the Asiatic lion, found only in the Gir Forest. Environment Ministry said in a statement that conservation efforts in this region have seen the lion population grow from around 523 in 2015 to approximately 674 in 2020. 'Project Lion', announced on 15th August, 2020 is a pivotal initiative aimed at securing the future of Asiatic lions through comprehensive, long-term conservation efforts. This ambitious project focuses on creating a sustainable environment where lions can thrive. Key components of the initiative include habitat improvement, monitoring through advanced technologies like radio-collaring and camera traps, and addressing human-wildlife conflict.

<><><>**SUPARNA/0744 HRS**

The Union Cabinet has approved Pradhan Mantri Awas Yojana - Urban (PMAY-U) 2.0 scheme. The Cabinet also gave its nod to the implementation of the Pradhan Mantri Awaas Yojana - Gramin (PMAY-G) during Financial Year 2024-25 to 2028-29. Briefing the media, Union Minister of Information and Broadcasting Ashwini Vaishnaw said that three crore new houses will be constructed under Pradhan Mantri Awas Yojana. Mr Vaishnaw said, out of these, two crore houses will be built in rural areas, while one crore will be in urban areas. He said the budgetary provision on the scheme will be of 3 lakh 60 thousand crore rupees. He said, under the scheme in urban areas, there is a provison of working women hostel and an interest subsidy of four per cent will be given upto 25 lakh rupees for Home loan in EWS, LIG and MIG categories.

<><><>

Mr Vaishnaw said that a detailed discussion took place in the Union Cabinet with regard to the Suprem Court's judgement on SC and ST

reservation. He said, the Cabinet has a well-considered opinion that the NDA government is committed to the provisions of the Constitution framed by Baba Saheb Ambedkar. Mr Vaishanw said that in the Constitution, there is no provision for creamy layer in the reservation of SC and ST and the Cabinet's decision is that the system of reservation for SC and ST should be as per the Constitution.

<><><>

The Supreme Court has rejected a plea to delay the 2024 NEET-PG exam, scheduled for tomorrow. The court said it will be unjust to risk the future of two lakh students while rejecting a petition that argued the assigned exam cities were too inconvenient for some candidates. Chief Justice DY Chandrachud, along with Justices JB Pardiwala and Manoj Misra, stated that, as a matter of principle, the court will not reschedule the exam and cannot put the careers of so many candidates in jeopardy.

<><><>

External Affairs Minister S Jaishankar and and his Maldivian counterpart Moosa Zameer inaugurated High Impact Community Development Projects and exchanged MoUs in Male yesterday. In a post on X, Dr. Jaishankar said that he held productive discussions with Mr Zameer. The agenda covered engagement in development partnership, capacity building, bilateral and regional security, trade and digital cooperation.

<><><>

At the Paris Olympics, Indian wrestler Aman Sehrawat produced a dominating performance last evening to clinch a bronze medal in the Men's 57kg freestyle event. Sehrawat defeated Puerto Rico's Darian Cruz 13-5. This was India's sixth medal at the Paris Games, and the first in wrestling. With this outcome, Aman helped India carry forward the streak of winning a wrestling medal at Olympics since 2008.